## టైగర్ ట్రయంఫ్

భారత్, అమెరికా సంయుక్త సైనిక విన్యాసాలు ఏప్రిల్ 1 నుంచి 13 వరకు నిర్వహించారు. వీటిని 'టైగర్ ట్రయంఫ్-2025' పేరుతో చేపట్టారు. ఏప్రిల్ 1 నుంచి 7 వరకు హార్బర్ ఫేజ్, ఏప్రిల్ 8 నుంచి 13 వరకు సీ ఫేజ్ విన్యాసాలు నిర్వహించారు. ఇందులో ఇరుదేశాలకు చెందిన 3000 మంది సైనికులు, నాలుగు నౌకలు, ఏడు విమానాలు పాల్గొన్నాయి. ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అమెరికా రాయబారి జోర్గాన్ కే ఆండ్రూస్ ఈ విన్యాసాలు ఇండో-పసిఫిక్ ప్రాంత భద్రతకు దిక్సూచిగా నిలుస్తాయని అన్నారు. ఈస్టర్న్ నేవల్ కమాండ్ చీఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా, యూఎస్ నౌక కాన్‌స్టాక్ కమాండర్ బైరాన్‌స్టాక్స్ పాల్గొన్నారు.

# భవనం పునాది లోతు దేని ఆధారంగా నిర్ణయిస్తారు?




1. ఏ అక్షాంశం దేశం మధ్య గుండా వెళ్తుంది?
   1) భూమధ్య రేఖ 2) కర్కట రేఖ
   3) మకర రేఖ 4) ఆర్కిటిక్ వలయం
2. ప్రస్తుతం దేశంలో ఉన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సంఖ్య?
   1) 28 రాష్ట్రాలు, 9 కేంద్ర పాలిత ప్రాంతాలు
   2) 27 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు
   3) 29 రాష్ట్రాలు, 9 కేంద్ర పాలిత ప్రాంతాలు
   4) 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు
3. ఏ రేఖాంశాన్ని భారత ప్రధాన ప్రామాణిక కాలరేఖగా పిలుస్తారు?
   1) $75^0$ E 2) $82\ ^0$E
   3) $82'\ 30^0$ E 4) $82^0\ 30'$W
4. ఏ రాష్ట్రం పాకిస్థాన్‌తో సరిహద్దును పంచుకుంటుంది?
   1) పంజాబ్ 2) ఉత్తరప్రదేశ్
   3) హిమాచల్‌ప్రదేశ్ 4) ఏదీకాదు
5. దేశంలోని ఏ రాష్ట్రం పొడవైన తీరరేఖను కలిగి ఉంది?
   1) మహారాష్ట్ర 2) ఆంధ్రప్రదేశ్
   3) గుజరాత్ 4) కేరళ
6. బొమ్‌డిలా కనుమ ఎక్కడ ఉంది?
   1) సిక్కిం 2) అరుణాచల్‌ప్రదేశ్
   3) ఉత్తరాఖండ్ 4) ఏదీకాదు
7. పీర్‌పంజల్ శ్రేణి ఏ హిమాలయాల్లో భాగం?
   1) శివాలిక్ 2) గ్రేట్ హిమాలయాలు
   3) హిమాచల్ హిమాలయాలు
   4) ట్రాన్స్ హిమాలయాలు
8. దేశంలోని ఉత్తర పశ్చిమ కనుమలను ఏమని పిలుస్తారు?
   1) కొంకణి 2) మలబారు
   3) కెనరా 4) కోరమాండల్
9. హీరాకుడ్ ప్రాజెక్టు ఏ నదికి అడ్డంగా నిర్మించారు?
   1) కావేరి 2) కృష్ణా 3) గోదావరి 4) మహానది
10. కృత్రిమ సరస్సు అని దేన్ని పిలుస్తారు?
    1) కొడైకెనాల్ (తమిళనాడు)
    2) కొల్లేరు (ఆంధ్రప్రదేశ్)
    3) నైనిటాల్ (ఉత్తరాఖండ్)
    4) రేణుక (హిమాచల్‌ప్రదేశ్)
11. బ్రహ్మపుత్రకు ఉపనదిగా లేని నది?
    1) బియాస్ 2) రావి
    3) చీనాబ్ 4) తావి
12. లోక్‌తక్ సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) సిక్కిం 2) హిమాచల్‌ప్రదేశ్
    3) మణిపూర్ 4) మేఘాలయ
13. బ్రహ్మపుత్రకు ఉపనదులు ఏవి?
    ఎ. దిహంగ్ బి. బరక్ సి. లోహిత డి. కెమాంగ్
    1) ఎ, బి 2) ఎ, బి, సి 3) బి, సి 4) ఎ, బి, సి, డి
14. నాగార్జునసాగర్ ఆనకట్టను ఏ నదిపై నిర్మించారు?
    1) గోదావరి 2) కృష్ణా
    3) కావేరి 4) మహానది
15. ఏ ప్రాంతంలోని వృక్షాలకు శ్వాస వేర్లు ఉంటాయి?
    1) మడ వృక్ష ప్రాంతం
    2) అయనరేఖా వృక్ష ప్రాంతం
    3) సతతహరిత అరణ్యాలు
    4) టండ్రా వృక్ష ప్రాంతం
16. సమతుల్య పర్యావరణం సంరక్షించడానికి అవసరమైన అడవుల విస్తీర్ణ శాతం ఎంత?
    1) 32 శాతం 2) 33 శాతం
    3) 34 శాతం 4) 35 శాతం
17. రేగడి నేలలో ఏ పంటను ప్రధానంగా సాగు చేస్తారు?
    1) వేరుశనగ 2) పొగాకు
    3) చెరకు 4) పత్తి
18. ఏ దశాబ్దంలో జనాభా వృద్ధి రేఖ అత్యధికంగా శాతంలో ఉంది?
    1) 1991 2) 1981 3) 1971 4) 1961
19. 2011 దశాబ్దం జనాభా లెక్కల ప్రకారం ఏ రాష్ట్రంలో అత్యల్ప జనసాంద్రత ఉంది?
    1) సిక్కిం 2) నాగాలాండ్
    3) మణిపూర్ 4) మిజోరం
20. 'పండ్ల గిన్నె' అని ఏ రాష్ట్రాన్ని పిలుస్తారు?
    1) కేరళ 2) మహారాష్ట్ర
    3) కర్ణాటక 4) హిమాచల్‌ప్రదేశ్
21. ప్రస్తుతం దేశంలో ప్రాచుర్యంలో ఉన్న డ్రిప్ ఇరిగేషన్ దేని ఆధారంగా వచ్చింది?
    1) మేఘాలయలోని వెదురు బొంగుల సేద్యం
    2) త్రిపురలోని సేద్యపు పద్ధతి
    3) మణిపూర్‌లోని వాటర్‌షెడ్ పద్ధతి
    4) అసోంలోని సేద్యపు విధానం
22. సారవంతమైన నేలలు కోతకు గురవకుండా ఏ విధంగా నివారించవచ్చు?
    1) కాంటూరు గట్ల నిర్మాణం
    2) వాటర్‌షెడ్ల నిర్మాణం
    3) పొలం గట్ల వెంబడి గుబురు వేర్లు ఉండే మొక్కల్ని నాటాలి 4) పైవన్నీ
23. దేశంలో ప్రతి సంవత్సరం ఎన్ని మిలియన్ హెక్టార్ల నేల కోతకు గురవుతుంది?
    1) 80 2) 100 3) 120 4) 140
24. కేంద్ర శుష్క ప్రాంత పరిశోధన సంస్థ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) గురుగ్రామ్ 2) జోధ్‌పూర్
    3) పాట్నా 4) పాటియాలా
25. ఏ ప్రాంతంలో వరద ముప్పు సమస్య ప్రమాదకరంగా ఉంది?
    1) సింధూ పరీవాహక ప్రాంతం
    2) నర్మద లోయ
    3) బ్రహ్మపుత్ర లోయ
    4) కావేరి నది పరీవాహక ప్రాంతం
26. విపత్తుల్లో దేన్ని ప్రతి సంవత్సరం వార్షిక సంఘటనగా పరిగణిస్తారు?
    1) కరవు 2) భూకంపం
    3) వరదలు 4) సునామీ
27. వరదల వల్ల ఎక్కువగా నష్టపోయే ప్రాంతం?
    1) నది పరీవాహక ప్రాంతం
    2) కోస్తా ప్రాంతం 3) కొండ ప్రాంతం
    4) పీఠభూమి ప్రాంతం
28. దేశంలో సంభవించే వరద నష్టానికి ప్రధాన కారణం?
    1) హిమనీ నదం 2) ద్వీపకల్ప నదులు
    3) తుఫాన్లు 4) ఉపనదులు
29. ఇరాక్‌పై అమెరికా దాడి సందర్భంగా ప్రచారంలోకి వచ్చింది ఏది?
    1) సమూహ విధ్వంసక ఆయుధాలు
    2) అణు ఆయుధాలు
    3) తాపాధారిత అణుబాంబు
    4) వాతావరణ విధ్వంసక ఆయుధాలు
30. చెర్నోబిల్ తర్వాత పెద్ద అణు విపత్తు జపాన్‌లో ఎక్కడ సంభవించింది?
    1) ఫుకుషిమా దైచీ 2) సెన్దాయి
    3) జెన్కాయి 4) కాశివాజాకీకరివా
31. చెర్నోబిల్ విపత్తు ఎప్పుడు సంభవించింది?
    1) 1980 2) 1986
    3) 1989 4) 1992
32. 1957లో నేషనల్ సివిల్ డిఫెన్స్ కాలేజీని ఎక్కడ ఏర్పాటు చేవారు?
    1) కాలికట్ 2) ధార్వార్
    3) నాగపూర్ 4) పుణె
33. దేశంలో విపత్తులకు చెందిన అన్ని విషయాలకు సంబంధించిన కేంద్ర మంత్రిత్వ శాఖ?
    1) సమాచార, ప్రసార మంత్రిత్వ
    2) గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ
    3) మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ
    4) గృహ మంత్రిత్వ
34. ఏ రాష్ట్ర ప్రభుత్వం ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం సహకారంతో 'డిజాస్టర్ రిస్క్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం'ను ప్రారంభించింది?
    1) ఒడిశా 2) తమిళనాడు
    3) గుజరాత్ 4) కేరళ
35. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఉన్న స్థలం?
    1) న్యూఢిల్లీ 2) హైదరాబాద్
    3) ముంబై 4) బెంగళూరు
36. దేశంలో భూపాతాలు 'ఎక్కువ నుంచి అత్యంత ఎక్కువగా' ఉండే ప్రాంతం?
    1) హిమాలయాలు 2) పశ్చిమ కనుమలు
    3) వింధ్యాచలాలు 4) తూర్పుకనుమలు
37. భవనం పునాది లోతు దేని ఆధారంగా నిర్ణయిస్తారు?
    1) భవనం ఎత్తు 2) నేలరకం
    3) నిర్మాణ సామగ్రి 4) ఏదీకాదు
38. భౌతిక శైథిల్యం ఏ మార్పుల వల్ల కలుగుతుంది?
    1) వర్షాలు 2) గాలి దిశ
    3) ఉష్ణోగ్రత 4) తేమ
39. మానవ తప్పిదాల వల్ల కలిగే భూపాతం కానిది?
    1) అటవీ నాశనం 2) మైనింగ్
    3) నేల క్రమక్షయం 4) అధిక వర్షపాతం
40. 1977 ఉప్పెన వల్ల అధిక నష్టం కలగడానికి కారణం?
    1) ముందస్తు హెచ్చరిక వ్యవస్థ లేకపోవడం
    2) భయంకర తుఫాన్
    3) అధిక వర్షపాతం
    4) ప్రభుత్వ వైఫల్యం
41. సార్క్ విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
    1) న్యూఢిల్లీ 2) ఢాకా
    3) కఠ్మాండు 4) కొలంబో
42. భూ ప్రావారం ఏ స్థితిలో ఉంటుంది?
    1) ద్రవ 2) ఘన
    3) వాయు 4) కొల్లాయిడ్
43. భూకంప తీవ్రత గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
    1) ఐసోడిస్మల్ 2) ఐసోసిస్మల్
    3) ఐసోశానిక్ 4) ఐసోథార్మిక్
44. ఆంధ్రప్రదేశ్‌లో సంభవించే తుఫాన్ల వల్ల ఎక్కువగా నష్టపోతున్న ప్రాంతం?
    1) రాయలసీయ 2) దక్షిణ ఆంధ్ర
    3) కృష్ణా గోదావరి డెల్టా 4) ఉత్తర కోస్తా
45. కరవుకు కారణమవుతున్న కారకం?
    1) ఎల్‌నినో 2) గ్లోబల్ వార్మింగ్
    3) లా నినా 4) 1, 2
46. దేశంలో అతి తక్కువ వర్షపాతం గల ప్రాంతం?
    1) చిరపుంజి 2) జైసల్మీర్
    3) కచ్ 4) అనంతపురం
47. సునామీని గుర్తించడానికి సముద్రగర్భంలో ఏర్పాటు చేసిన వాటిని ఏమంటారు?
    1) డార్ట్ 2) కార్ట్ 3) మార్ట్ 4) లీమార్ట్
48. సునామీల హెచ్చరిక కేంద్రాన్ని ఎక్కడ నెలకొల్పారు?
    1) చెన్నై 2) హైదరాబాద్
    3) ముంబై 4) కోల్‌కతా
49. పశ్చిమ తీరంలో ఎన్ని తుఫాన్ గుర్తింపు రాడార్ కేంద్రాలను ఏర్పాటు చేశారు?
    1) 10 2) 20 3) 30 4) 40

సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1-1, | 2-4, | 3-4, | 4-1, | 5-3, |
| 6-2, | 7-3, | 8-1, | 9-4, | 10-1, |
| 11-4, | 12-3, | 13-4, | 14-2, | 15-1, |
| 16-2, | 17-4, | 18-3, | 19-4, | 20-4, |
| 21-1, | 22-4, | 23-2, | 24-2, | 25-3, |
| 26-3, | 27-2, | 28-1, | 29-1, | 30-1, |
| 31-2, | 32-3, | 33-4, | 34-4, | 35-1, |
| 36-1, | 37-2, | 38-3, | 39-4, | 40-1, |
| 41-1, | 42-4, | 43-2, | 44-3, | 45-4, |
| 46-2, | 47-2, | 48-2, | 49-3. | |

**జీ గిరిధర్**
సివిల్స్ ఫ్యాకల్టీ
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాద్
9966330068



## మిధానిలో..

**మిశ్ర ధాతు నిగం లిమిటెడ్ (మిధాని)లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

**మొత్తం ఖాళీలు:** 43
**పోస్టులు:** అసిస్టెంట్
**విభాగాలు:** ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, మెటలర్జీ, మెకానికల్, క్యాడ్ ఆపరేటర్
**ఎంపిక:** వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
**ఇంటర్వ్యూ తేదీలు:** ఏప్రిల్ 24-28, మే 5-7 మధ్య జరుగుతాయి
**నోట్:** ఆయా ట్రేడులకు వేర్వేరు తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. తేదీలను వెబ్‌సైట్‌లో చూడవచ్చు
**వెబ్‌సైట్:** https://midhani-india.in

## జర్నలిజం కోర్సులు...

**హైదరాబాద్‌లోని ఏపీ కాలేజీ ఆఫ్ జర్నలిజంలో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

**కోర్సులు:** పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం, డిప్లొమా ఇన్ జర్నలిజం, డిప్లొమా ఇన్ టీవీ జర్నలిజం, సర్టిఫికెట్ కోర్స్ ఆఫ్ జర్నలిజం
**అర్హతలు:** పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులకు ఏదైనా డిగ్రీ, సర్టిఫికెట్ కోర్సుకు పదోతరగతి ఉత్తీర్ణత.
**దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
**చివరితేదీ:** ఏప్రిల్ 28
**వెబ్‌సైట్:** www.apcj.in